# సూర్య
స్వీటి దినపత్రిక
www.suryaa.com

## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం । 3 । జూలై । 2024 । పేజీలు : 8




## కొత్త చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి
వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



2 లో

## రైతులకు 2 లక్షల రుణమాఫీ
# రెండు నెలల లోపు అందిస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సీతారామ ప్రాజెక్టుతో మహబూబాబాద్ జిల్లా సస్యశ్యామలం అవుతుంది



2 లో



## నిరంతరాయ విద్యుత్తు ఉత్పత్తిలో
## రాష్ట్రంలోనే కేటీపీపి మొదటి స్థానం
85 శాతం పి ఎల్ ఎఫ్ తో కొనసాగుతున్న విద్యుత్ సరఫరా

200 రోజులు పూర్తి చేసుకున్న 600 మెగావాట్ల ప్లాంట్

సంబరాలు జరుపుకున్న అధికారులు

2 లో




## హనుమకొండ బీఆర్ఎస్ కార్యాలయానికి
నోటీసులు జారీ చేసి మున్సిపల్ అధికారులు

ల్యాండ్ కేటాయింపు, బిల్డింగ్ పర్మిషన్ పత్రాలు అందించాలి ఆదేశాలు

2 లో


## కృతజ్ఞతలు
గత 5 సంవత్సరాలుగా ప్రజలకు సేవలందించి, అధికారులకు సహకరించి గ్రామాల అభివృద్ధికి కృషి చేసిన ప్రజా ప్రతినిధులకు నేటితో పదవికాలం ముగిసిన సందర్భంగా గౌరవనీయులైన ఎంపీపీ బీమగాని సౌజన్య గారికి జడ్పీటీసీ, ఎంపీటీసీ లు,కో ఆప్షన్ మెంబర్ లకు కృతజ్ఞతలు

ఇట్లు :
ప్రత్యేక అధికారి : వి.కృష్ణవేణి
పంచాయితీ కార్యదర్శి : నూనె వేణు ప్రసాద్
గ్రామ పంచాయితీ - గీసుగొండ

## పెద్దకర్మ
స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సర జ్యేష్ఠ బహుళ తదియ
తేది: 24-6-2024 సోమవారం రోజున ఉదయం గం.6-40 ని.లకు
మా తల్లి గారైన

**శ్రీమతి గట్టికొప్పుల ఎల్లమ్మ గారు**

స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము.
తేది: 04-7-2024 గురువారం రోజున ఉదయం 10-00 గంటలకు పెద్దకర్మ మరియు పుణ్యహవచనము జరుపబడును.
కావున తామెల్లరు విచ్చేసి వారి ఆత్మకు శాంతి చేకూర్చగలరని ప్రార్థన.




ఇట్లు
కుమారులు - కోడండ్లు : గట్టికొప్పుల (కీ.శే. రాజయ్య) - భారతమ్మ
: గట్టికొప్పుల రమేష్ - వనమాల
: గట్టికొప్పుల రాంబాబు - మంజుల
కూతుర్లు - అల్లుండ్లు : నీరటి రాధ - (కీ.శే. కట్టయ్య)
: జాలిగపు లలిత - పోషయ్య
: జాలిగపు భాగ్యలక్ష్మి - మొగిలి

అన్నలు-వదినలు, మనుమలు, మనుమరాండ్లు, ముని మనుమలు, ముని మనుమరాండ్లు మరియు కుటుంబ సభ్యులు


కార్యస్థలము :
మత్ గృహము, ఇ.నెం. 36-9-143
16వ డివిజన్, ధర్మారం,
మం గీసుగొండ, జిల్లా: వరంగల్.
సెల్: 9849352990, 9849259278

సహపంక్తి భోజనము:
మధ్యాహ్నం గం.12-30 ని.లకు

కార్డు అందనివారు ఇదే కార్డుగా భావించి రాగలరు

## కృతజ్ఞతలు
గత 5 సంవత్సరాలుగా ఎంపీటీసీగా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన గ్రామస్థులకు, సహకరించిన అధికారులకు, గ్రామాల అభివృద్ధికి తనతో పాటు పనిచేసి, నేడు పదవికాలం పూర్తి చేసుకుంటున్న గౌరవనీయులైన ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు మరియు కో-ఆప్షన్ సభ్యులకు కృతజ్ఞతలు..

ఇట్లు :



**కాయిత బిక్షపతి** ఎంపీటీసీ
శాయంపేట హవేలి గ్రామం, గీసుగొండ

# కొత్త చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 02, మేజర్ న్యూస్: దేశ వ్యాప్తంగా సోమవారం నుండి అమలవుతున్న నూతన క్రిమినల్ న్యాయ చట్టాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా ముమ్మర ప్రచారం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు. నూతన క్రిమినల్ న్యాయ చట్టాలతో రూపొందించిన క్రిమినల్ మేజర్ యాకట్స్ పుస్తకాలను పోలీస్ స్టేషన్లకు పంపిణీ చేసే కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం ప్రారంభించారు. ముందుగా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ అధికారులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ నూతన నేర చట్టాల ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం అందించడమే కాకుండా సమయం ఆదా అవుతుందని తెలిపారు. నూతన నేర చట్టాలపై అన్ని వర్గాల అవగాహన కల్పించే విధంగా తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రచారం జరిపించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ శిక్షణా కేంద్రం ప్రిన్సిపల్ రాగ్యానాయక్, ఎసిపిలు జితేందర్ రెడ్డి, దేవేంద్రాజు, ఇన్స్పెక్టర్లు శ్రీధర్రావు, సంజీవ్,ఎస్.ఐ రాజ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ బీఆర్ఎస్ కార్యాలయానికి

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 02, మేజర్ న్యూస్: హనుమకొండ బీఆర్ఎస్ కార్యాలయానికి మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. పార్టీ ఆఫీస్ కోసం ల్యాండ్ కేటాయింపు , బిల్డింగ్ పర్మిషన్ పత్రాలు అందించాలని నోటీసు ల్లో పేర్కొన్నారు. మూడు రోజులలో అనుమతి పత్రాలు అందించకుంటే మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుం టామని తెలిపారు.

## నిరంతరాయ విద్యుత్తు ఉత్పత్తిలో రాష్ట్రంలోనే కేటీపీపి మొదటి స్థానం

గణపురం జులై 02 మేజర్ న్యూస్ సూర్య:మండలం లోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ 600 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ లో నిర్విరామ ఉత్పత్తి లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచినట్లు అధికారులు తెలిపారు దీంతో మంగళవారం కేటీపీపి సి ఈ సిద్దయ్య ఆధ్వర్యంలో ఉద్యోగులందరూ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా సి ఈ సిద్దయ్య మాట్లాడుతూ చరిత్ర లో 200 రోజులు నిర్విరామంగా ఉత్పత్తి చేసిన కెటిపిపి తెలంగాణ రాష్ట్రం లో మొదటి స్థానంలో నిలవడం ఉద్యోగుల కృషి ఫలితమే అన్నారు. కేటీపీపీ రెండవ దశ 600 మెగావాట్ల యూనిట్200 రోజులు నిర్విరామంగా విద్యుత్ ఉత్పత్తిని 85 శాతం పిఎల్ఎఫ్ ను సాధించి తెలంగాణ రాష్ట్రంలో కేటిపిపి ని మొదటి స్థానంలో నిలబెట్టేందుకు కష్టపడి భాగస్వామ్యులైన అధికారులకు,ఇంజనీర్లకు, అకౌంట్స్, ఫైర్ సెక్యూరిటీ స్టాఫ్, ఓ అండ్ ఎం ఆర్టిజన్ కార్మికులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు రెండవ దశ సూపరింటెండింగ్ ఇంజనీర్ ప్రకాష్ ను అభినందించారు. ఇదే స్ఫూర్తిని ఇక ముందు కూడా కొనసాగించాలని ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలు కూడా చూసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆల్ సూపరింటెండింగ్ ఇంజనీర్లు, అధికారులు, ఇంజనీర్లు ఉద్యోగులు కార్మికులు అర్టిజన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాలు



చిట్యాల, జులై 2 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ బోనాలను గీత కార్మికులు కుటుంబ సమేతంగా మంగళవారం ఘనంగా బోనాలు సమర్పించారు. గీతా కార్మికుల ఆరాధన దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ కాటమయ్య దేవాలయం నాలుగో వార్షికోత్సవం సందర్భంగా మహిళలు రేణుక ఎల్లమ్మకు బోనాలతో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు చప్పుల్ల నడుమ కుటుంబ సమేతంగా బోనం ఎత్తుకొని ఊరేగింపుగా రేణుక ఎల్లమ్మ ఆలయానికి వెళ్లి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, ఉపాధ్యక్షుడు గాజర్ల మల్లేష్ సభ్యులు బుర్ర మురళి, దేవేందర్, శ్రీనివాస్, గౌడ సంఘం పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు 2 లక్షల రుణ మాఫీ

# రెండు నెలల లోపు అందిస్తాం



డోర్నకల్ జూలై 02: మేజర్ న్యూస్ (సూర్య): మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డోర్నకల్ మండలం చాప్లా తండా గ్రామంలోని సీతారామ ప్రాజెక్ట్ కాల్వ పనులను ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రు నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ తో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టు డిజైన్ నుమ్యాప్ ద్వారా ఇప్పటివరకు జరిగిన ప్రాజెక్టు పనులు, కొనసాగుతున్న కెనాల్స్ పనులు, భూ సేకరణ, ప్రాజెక్టు పూర్తి కావడానికి కావలసిన నిధులు, ఎదురవుతున్న సమస్యలను ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు మంత్రులకు వివరించారు.ఈ ప్రాజెక్టు సందర్శన లో బాగంగా మీడియా తో ముచ్చటించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూరైతులకు 2 లక్షల రుణ మాఫీ ను రెండు నెలల లోపు అందిస్తాం అన్నారు.ఈ ప్రభుత్వంలో విద్య కు పెద్ద పీట వేస్తున్నాం .పెద్దవాళ్ళకి వైద్యం చేసే కార్యక్రమాన్ని ఆరు గ్యారంటీ లలో బాగంగా పెదోళ్ళకి అండగా ఉంటాం అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలోప్రభుత్వం వచ్చి 90 రోజులలో సుమారు 30 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. సీతారామ ప్రాజెక్టుతో మహబూబాబాద్ జిల్లా సస్యశ్యామలమవుతుందన్నారు.సీతారామ ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో సమీక్షించారు. అనంతరం తోడేళ్ళ గూడెం లోని సీతారామ ప్రాజెక్ట్ పాలేరు లింక్ కెనాల్ పనులను పరిశీలించారు.సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రణాళిక బద్దంగా పనులు చేపట్టకపోవడం వలన సాగునీటి సరఫరా జరిగే పరిస్తితి లేదన్నారు.ఆగస్టు వరకు ఖమ్మం జిల్లాలో రెండు మైనర్ ప్రాజెక్టు లకుగోదావరి నీటిని తరలించే ప్రయత్నం చేస్తున్నట్లుగా వివరించారు. ముఖ్యమంత్రి రైతాంగానికి సాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి నీటిని ఈ ప్రాంతానికి తీసుకురావడానికి ఈ ప్రాజెక్ట్ ముఖ్య లక్ష్యం. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లాకు నీరు అందించేందుకు ఈనాడు ప్రాజెక్ను పూర్తి చేసే దిశలో కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మొదటి లిఫ్ట్ లో కూడా వెట్ రన్ నాలుగు రోజుల క్రితం ట్రయల్ వేయడం జరిగిందని, పాలేరు దాకా నీళ్ళు రావాలి అంటే మద్యలో కొన్ని ప్రాంతాలలో పెండింగ్ లో ఉన్న టెండర్ల ను యుద్దప్రాతిపదికన ఫైనల్ చేయాలని అన్నారు.ఆగష్టు 15 లోపు నాగార్జున సాగర్ ఆయకట్టులో సూమారు ఒక లక్షా యాభై అయిదు వేల ఎకరాలని, మీడియం ప్రాజెక్ట్ లైన వైరా,లంకా సాగర్ రెండు ప్రాజెక్ట్ పరిదిలో ఉన్న ఆయకట్టుతో పాటు మైనర్ ఇరిగేషన్ లో ఉన్న ఆయకట్టు చెరువులను కూడా లింక్ కెనాల్ ను అనుసంధానం చేసి రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట రెవెన్యు అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, మహబూబాబాద్ ఆర్డీవో ఎల్.అలివేలు, అదనపు ఎస్పీ తిరుపతి రావు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొనారు.

## మాదారం సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక మహాజనసభ



పరకాల రూరల్ జూలై 2 మేజర్ న్యూస్: నడికుడ మండల కేంద్రంలోని రైతు వేదిక యందు మాదారం సింగల్ విండో సొసైటీ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి అధ్యక్షతన ప్రత్యేక మహాజన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ ఎంపిటిసి సభ్యులు అప్పం చేరాలు.మరియు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ .నోడల్ ఆఫీసర్ సుల్తాన్.హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా రైతుల అభిప్రాయాలను సేకరించడం జరిగిందని అన్నారు . మాదారం సొసైటీ చైర్మన్ లింగమూర్తి మాట్లాడుతూ పది ఎకరాల లోపు ఉన్న రైతులకు రైతుబంధు వెంటనే మంజూరు చేయాలని అదేవిధంగా రైతులు వేసే పంటకు పంట నష్టం జరిగితే ఇన్సూరెన్స్ వర్తించేలా ఏర్పాటు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాదారం సొసైటీ డైరెక్టర్లు విజేందర్ రెడ్డి.డేగ రాజు.ఊర సతీష్ రావు.కొమ్మిడి రాజిరెడ్డి.బొట్ల వినయ్ కుమార్.సురేందర్ రెడ్డి .ప్రమీల.రాజమ్మ.గంట విజయ.మరియు పులిగిల్ల సర్పంచ్ పాలకుర్తి సదానందం.నర్సక్క పల్లి సర్పంచ్ సాంబశివరెడ్డి .తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలి



### డివిజన్ లో పలుఅభివృద్ధి పనుల పరిశీలన

### 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మానిషా శివకుమార్

గీసుగొండ జులై 2 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ మహానగర పాలకసంస్థ 16వ డివిజన్ పరిధిలోని జాన్ పాక లో సోల రాజు గల్లీలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ మరియు వివిధ గల్లీలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్లు నాణ్యతతో, సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ ,కాంట్రాక్టర్ లకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ లు వేణు,శ్రావణ్ స్థానిక బీ. ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఎండి.ఆరిఫ్,గాడ్దుల రాజు,బోనాల రమేష్,ఎండి జమీల్, సోల రాజు, మున్సిపల్ జవాన్ రాజేష్,వాటర్ లైన్ మెన్లు ,స్థానిక బీ.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





## పండ్ల మొక్కలు పంపిణీ చేసిన పంచాయితీ కార్యదర్శి

గీసుగొండ జులై 2 మేజర్ న్యూస్ (సూర్య): మండలం లోని కొనయ మాకుల గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో వనమాహోత్సవంలో బాగంగా ఇంటింటికి ఆరు రకాల పండ్ల ,పూల మొక్కలు అందించినట్లు పంచాయితీ కార్యదర్శి హేమలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ ప్రతి ఇంటికి పండ్ల మొక్కలైన జామా, నిమ్మ ,డ్రాగన్, పూల మొక్కలు మందార ,గులాబీ ,బహుమియా, పారిజాతం వంటి ఆరు మొక్కలు ఇస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలను సంరక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది స్వామి, కొమరమ్మ, ఫీల్ అసిస్టెంట్ రాజు, మహమ్మద్ అక్బర్ పాల్గొన్నారు.

## సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన భూ నిర్వాసితులు

గీసుగొండ జులై2 మేజర్ న్యూస్ (సూర్య): గీసుగొండ,సంగెం పరిధి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కాకతీయ మైగా టెక్స్ టైల్ పార్క్ పైలాన్ వద్ద భూనిర్వాసితులు సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే రేవూరి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఇటీవల టెక్స్ టైల్ పార్క్ సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి భూనిర్వాసితులకు ప్లాట్ తో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఆదేశించిన విషయం తెల్సిందే.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తమకు న్యాయం చేసి అండగా నిలిచాడని అందుకు సీఎం,ఎమ్మెల్యే రేవూరి చిత్రపటాలకు పాలాభిషేకం చేసినట్లు రైతులు తెలిపారు.కార్యక్రమంలో అధ్యక్షులు బూర్గుల యుగంధర్, నాగయ్య ,వీరారెడ్డి దేవేంద్ర రాజేందర్ యాకయ్య ,నర్సింగ్ రావు, జోజిరెడ్డి, థామస్ రెడ్డి ,శ్యామ్, కిషన్ రావు, మాధవరెడ్డి పాల్గొన్నారు.

## పండ్ల మొక్కలు పంపిణీ చేసిన పంచాయితీ కార్యదర్శి



గీసుగొండ జులై 2 మేజర్ న్యూస్ (సూర్య) మండలం లోని కొనయమాకుల గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో వనమాహోత్సవంలో బాగంగా ఇంటింటికి ఆరు రకాల పండ్ల ,పూల మొక్కలు అందించినట్లు పంచాయితీ కార్యదర్శి హేమలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి పండ్ల మొక్కలైన జామా, నిమ్మ ,డ్రాగన్, పూల మొక్కలు మందార ,గులాబీ ,బహుమియా, పారిజాతం వంటి ఆరు మొక్కలు ఇస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలను సంరక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది స్వామి, కొమరమ్మ, ఫీల్ అసిస్టెంట్ రాజు, మహమ్మద్ అక్బర్ పాల్గొన్నారు



## ఏదిరా వైద్యురాలిని సన్మానించిన సిబ్బంది

వెంకటాపురం నూగూరు జులై 2 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఎదిర వైద్యురాలు భవ్య శ్రీ పుష్పగు చ్ఛం అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు సిబ్బంది. వైద్యురాలు డాక్టర్ భవ్య శ్రీ మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో ఉన్నతమైందన్నారు ఓర్పు నేర్పుతో వృత్తిని దైవంగా భావించి ప్రజల ప్రాణాలు వైద్యం అందించడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు.



## జులై 4న ఖమ్మంలో జరిగే దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సదస్సును జయప్రదం చేయండి

### అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు గజ్జి లింగన్న



గూడూరు జూలై 2 మేజర్ న్యూస్ (సూర్య ) జూలై 4న జరిగే దొడ్డి కొమురయ్య వర్ధంతి సదస్సును జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు గజ్జి లింగన్న అన్నారు మండలంలోని బొద్దుగొండ గ్రామంలో మంగళవారం రోజున రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు గజ్జి లింగన్న ఆధ్వర్యంలో కామ్రేడ్ దొడ్డి కొమురయ్య వర్ధంతి సదస్సు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరలను, భూస్వాములను గడగడలాడించి ప్రజల కోసం ప్రతిఘటన పోరాటంలో అసువులు బాసిన తొలి అమరవీరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య జూలై 4న ఖమ్మంలో జరిగే దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సదస్సును జయప్రదం చేయాలని నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో నేడు దేశంలో పెట్రేగిపోతున్న ఫాసిజానికి వ్యతిరేకంగా,హిందూ మతోన్మాదానికి నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో దొడ్డి కొమరయ్య కొమరం భీమ్ బీర్సముండా లాంటి త్యాగాలను నెమరు వేసుకుంటూ నేటి నాయకత్వం ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దణసరి రమేష్, ఎస్.కె రియాజ్, ఫరీద్, గూగులోతు శంకర్, ఈసం లక్ష్మయ్య, తొలేం రామారావు, నగర బోయిన వీరస్వామి, కత్తుల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ పాపారావు కుటుంబానికి సిబ్బంది చేయూత



మహబూబాబాద్, రూరల్, జూలై 2,మేజర్ న్యూస్ (సూర్య):ఇటీవల గూడూరు లో లార్రి ప్రమాదంలో మరణించిన ధనసరి పాపారావు (2018 బ్యాచ్ ) వారి తోటి సహోద్యోగి కుటుంబాన్ని ఆదుకోవాలని నిర్ణయానికి వచ్చిన పాపారావు బ్యాచ్ కు చెందిన సిబ్బంది అంతా కలిసి రూ. 2లక్షల 25 వేల రూపాయలు విరాళాలు సేకరించి ఆ కుటుంబానికి తమ వంతు ఆర్థిక భరోసా కల్పించారు. వారు సేకరించిన డబ్బుతో పాపారావు పిల్లల పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్డ్ డిపాసిట్ చేయడం జరిగింది.ఈ పాలసీ కు సంబంధించిన పాస్ బుక్ ను మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్, ఐపీఎస్.చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, 2018 బ్యాచ్ సిబ్బంది, కుటుంబసభ్యులు పాల్గొన్నారు

## ఆజంజాహి మిల్స్‌లో పనిచేసిన రిటైర్డ్ కార్మికుడు మృతి



గీసుగొండ జులై2 ఆజంజాహి మిల్స్ లో పనిచేసి రిటైర్డ్ అయిన కార్మికుడు కామని నర్సయ్య అనారోగ్యంతో మరణించాడు.ఈ విషయం తెలుసుకున్న అతనితో పనిచేసిన కార్మికులు కొనయమాకుల గ్రామం లో అతని భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆజంజాహి మిల్స్ రిటైర్డ్ సంఘం అధ్యక్షులు ఆదినారాయణ , వైస్ ప్రెసిడెంట్ సదయ్య అలియాస్ సాంబయ్య, సెక్రటరీ ప్రభాకర్, రాజమౌళి ,సారంగం, జెమిని రాజు, కామని రమేష్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వైద్యాధికారి మధుసూదన్

### చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



గణపురం జులై 02 మేజర్ న్యూస్ సూర్య: సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి మధుసూదన్ అన్నారు. మండలంలోని చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్యాధికారి మధుసూదన్ ఆకస్మిక తనిఖీ చేశారు రికార్డులు సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ లో డాక్టర్లు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు గ్రామాల్లో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు దోమలు ఈగలు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు ఏఎన్ఎంలు వారి సబ్ సెంటర్లకు ప్రతిరోజు వెళ్లి గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.



## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన పసర సిఐ

ములుగు, సూర్య ప్రతినిధి జులై 2 (మేజర్ న్యూస్):: ములుగు జిల్లా పసర సీఐగా బాధ్యతలు తీసుకున్న గద్ద రవీందర్ మంగళవారం ములుగు ఎస్పీ శబరిష్ ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. గతంలో పసర ఎస్సైగా పనిచేసి అందరి మన్ననలు పొంది పదోన్నతి పై సిసిఎస్ సీఐగా పనిచేసి ములుగు జిల్లాపై అపారమైన అనుభవం, మావోయిస్టుల పై అవగాహన ఉన్న సీఐ గద్దె రవీందర్ పసరలో మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## కారు బైక్ ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు



వర్దన్నపేట జూలై02(మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామ శివారులోని రాజరాజేశ్వర స్వామి దేవాలయం సమీపంలో బైకును ఢీ కొట్టిన కారు. కాట్ర్యల గ్రామానికి చెందిన అఖిల్, బన్నీ అనే ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు అయ్యినాయి. హుటాహుటిన 108 లో ఎంజిఎం కు తరలించిన స్థానికులు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అమ్మవార్లను దర్శించుకున్న పస్రా నూతన సిఐ రవీందర్



తాడ్వాయి జులై 02మేజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మలను పసర సర్కిల్ నూతన సి ఐ రవీందర్ మంగళవారం అమ్మవార్లను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వారికి పూజారులు డోలు, సన్నాయి, వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సమ్మక్క సారలమ్మకు పసుపు, కుంకుమ, సీరె, సారె,పూలు పండ్లు సమర్పించి మొక్కలు చెల్లించారు. అనంతరం ఆయనను శేషా వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి,పూజారులు సిద్ధ బోయిన స్వామి, కొక్కెర రమేష్ దేవాదాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సమస్యలను తీర్చాలంటూ ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించిన బీజేవైఎం మండల నాయకులు



వర్దన్నపేట.జులై 02(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట.నియోజకవర్గ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర యువమోర్చా శాఖ పిలుపుమేరకు రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలు తీర్చాలంటూ వర్ధన్నపేట బీజేవైఎం మండల అధ్యక్షులు చెంగల సురేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాపాక ప్రశాంత్ పాల్గొన్నారు అనంతరం ప్రశాంత్ మాట్లాడుతూ నీళ్ళు - నిధులు నియామకాలుఅంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారనేది జగమెరిగిన సత్యం. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుంది. ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున బీజేవైఎమ్ గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉంది. అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తుంది. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది. కావున మీరైనా ఈ నిరుద్యోగ సమస్యలను జిల్లా కలెక్టర్ వద్దకు తీసుకెళ్ళమని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందజేస్తున్నాం అని అన్నారు.

### గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలి

గ్రూప్ - 2, గ్రూప్ - 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలి. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి. ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను వాయిదా వేసి చేసి నూతన తేదీలను ప్రకటించాలి.అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33% రిజర్వేషన్ కేటాయించాలి. పోలీసు కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జీవో నెంబర్ 46ను వెంటనే రద్దు చేయాలి. జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలి అని బీజేవైఎం జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## డెలివరీలు అధికంగా జరిగేలా చూడాలి

### డాక్టర్ భవ్యశ్రీ



వెంకటాపురం నూగూరు జులై 2 సూర్య మేజర్ న్యూస్: ప్రభుత్వాస్పత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా పనిచేయాలని పిహెచ్సి డాక్టర్ భ్యవ్య శ్రీ సూచించారు. పిహెచ్ సి సిబ్బంది, ఆశ వర్కర్స్ పని తీరు పై నెల వారీ సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆశాలు ఆస్పత్రిల్లో ప్రసవాలు సంఖ్య పెంచి మరింత ఉన్నతికి కృషి చేయాలన్నారు.డాక్టర్ మాట్లాడుతూ ప్రతి ఆశా కార్యకర్త విధిగా గృహ సందర్శన చేసి పకడ్బందీగా సర్వే నిర్వహించి అన్ని రకాల కార్యక్రమాలు నిర్వహించాలని ( ఫీవర్ సర్వే, టిబి సర్వే, లెప్రోసి సర్వే, గర్భిణీ స్త్రీల రికార్డ్ లో పొందుపరసాలని సూచించారు. శతశాతం వ్యాధి నిరోధిక టీకాలు అందించాలని సూచించారు. డయేరియా ప్రబలకుండా వర్షాకాలనికి అనుగుణంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హెచ్బిఎన్సి, హెచ్బివైసి కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. ఆశా కార్యకర్తలు విధులను సక్రమంగా నిర్వర్తించి ప్రభుత్వ సేవలను ప్రజల్లోకి తీసుకెళ్తే చక్కటి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భవ్య శ్రీ సిబ్బంది పాల్గొన్నారు.



# పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### 10 రోజుల్లో పెండింగ్ ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేసేలా కార్యాచరణ



ములుగు, సూర్యప్రతిని జులై 2 (మేజర్ న్యూస్): పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మౌళిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 244 ఎంపిక చేసిన అమ్మ ఆదర్శ పాఠశాలల్లో 231 పాఠశాలల్లో పనులు పూర్తి ఐనవని, మిగిలిన 9 ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా 10 రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు మంజూరు చేసిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తే వెంటనే బిల్లులు చెల్లింపు చేయడం జరుగుతుందని అన్నారు. జూలై 10 నాటికి ప్రతి ప్రభుత్వ పాఠశాల సంపూర్ణంగా సన్నద్ధం కావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను సంబంధిత అధికారులు పరిశీలించి ధృవీకరించాలని ఆన్నారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులలో నాణ్యత అంశంలో ఎక్కడా రాజీ పడవద్దని అన్నారు. పనుల ప్రారంభంలోనే సరిపడ నిధులకు ప్రతిపాదనలు సమర్పించాలని పనులు ప్రారంభించిన తదుపరి నిధులు సరపోవడం లేదని, అదనపు నిధులు కావాలని ప్రతిపాదనలు సమర్పించడం పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుతం మనం చేసిన పనులు మరో 10 సంవత్సరాల వరకు ఉపయోగపడే విధంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, పంచాయతి రాజ్ ఈఈ అజయ్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రమ్, డిఈ ఎడ్యుకేషన్ అరుణ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# మెరుగైన వైద్యం అందించాలి

### పాఠశాల మరమ్మతుల పనులు త్వరగా పూర్తి చేయాలి

### మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ జులై 02 మేజర్ న్యూస్ సూర్య :ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యాధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహాదేవపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో మొత్తం ఎంత మంది వైద్యులున్నారు, విధులకు హాజరైన సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఎంతమంది రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారని హాస్పిటల్ సూపరింటెండెంట్ ను వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం హాస్పిటల్ లోని ఆపరేషన్ థియేటర్, డయాలిసిస్ సెంటర్ ఓపి విభాగాన్ని పరిశీలించారు. హాస్పిటల్ లో వైద్య పరికరాలకు అలాగే మౌలిక సౌకర్యాలు కల్పనకు ప్రతిపాదనలు అందచేయాలని సంబందిత వైద్యాధికారులను ఆదేశించారు. మండలం పరిధిలోని ప్రతి మారుమూల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, ఏ సమయంలో ప్రజలు అత్యవసర సేవలకు వస్తారో తెలియని పరిస్థితి కాబట్టి అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఈ సీజన్లో లో డెంగీ, మలేరియా



వంటి జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున అంటువ్యాధులు ప్రబలే గ్రామాల్లో అత్యవసర వైద్యసేవలు నిర్వహించి పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే విధంగా వైద్యాధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు. అనంతరం మండలంలోని మెట్ పల్లి, ఎస్సి కాలనిలో మండల పరిషత్ పాఠశాలలో జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నపిల్లలతో కొద్ది సేపు ముచ్చటించారు. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలకు అందించే పోషక పదార్థాలు పరిశీలించి బాలామృతం ప్యాకెట్ ను బాలింతకు అందించారు. కాళేశ్వరం నుండి కుంట్లమ్ గ్రామానికి వెళ్లే రహదారి పరిశీలించి 5 కిలో మీటర్ల మేర పాడైనందున అట్టి రోడ్డు నిర్మాణానికి అయ్యే అంచనా వ్యయ నివేదికలు అందచేయాలని సంబంధిత పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించి రేపు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటన ఉన్నందున చేపట్టే కార్యక్రమ వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ చెంద్రశేఖర్,పంచాయతీ రాజ్ ఈఈ దిలీప్,తహసీల్దార్ ప్రహలాద్, ఎంపీడీఓ చంద్రశేఖర్, పంచాయతీ రాజ్ డిఈ సాయిలు, ఏఈ రవీందర్, మహాదేవపూర్ సీడీపిఓ, రాధిక, ఎంపిపి రాణిభాయ్ తదితరులు పాల్గొన్నారు.






### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్



పరకాల, జులై 02, మేజర్ న్యూస్: విద్యా సంస్థల బంద్ ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ పిలుపునిచ్చారు. మంగళవారం బొచ్చు కళ్యాణ్ బంద్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలన్నారు. పి హెచ్ డి అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్టు స్టోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. పాఠశాలల మూసివేత లు, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘ నేతలపై అక్రమ కేసులు నిర్బంధాలు ఆపాలన్నారు. ఎస్ఎఫ్ఐ సెంట్రల్ కమిటీ, రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల అధ్యక్షుడు వినయ్, కార్యదర్శి కార్తీక్ విద్యార్థులు పాల్గొన్నారు



## వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ డేవిడ్

డోర్నకల్ జూలై 02: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ మండలం తోడేళ్ళగూడెం గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన జాయింట్ కలెక్టర్ డేవిడ్ తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో శ్రీనివాస్ నాయక్,సీడీపీఓ ఎల్లమ్మ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బత్తుల.శ్రీనివాస్,డోర్నకల్- కురవి- సీరోలు మండలాల కోర్డినేటర్ కాలం.రవీందర్ రెడ్డి ,డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసం శేఖర్,ఎంపీటీసీ యల్లమద్ది వెంకయ్య- సత్యవతి,గ్రామ పార్టీ అధ్యక్షుడు నరేష్,నాయకులు సురేష్,కృష్ణ,మధు,నాగరాజు పలువురు ప్రభుత్వ అధికారులు, నాయకులు పాల్గొన్నారు

## చెన్నారావుపేట ఇన్చార్జి ఎంపీడీవోగా దయాకర్



చెన్నారావుపేట జూలై 2 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట ఇన్చార్జి ఎంపీడీవోగా గడ్డం దయాకర్ మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. చెన్నారావుపేట ఎంపీడీవో గా పనిచేసిన బండి గోవింద రావు ఇటీవల పదవి విరమణ పొందారు. ఆయన స్థానంలో మండల పరిషత్ సూపరిండెంట్ గా పనిచేస్తున్న గడ్డం దయాకర్ కు ఇన్చార్జి బాధ్యతలను అప్పగించడంతో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన బాధ్యతలను చేపట్టారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి నేత్ర యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



గూడూరు జూలై 2 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని బ్రాహ్మణ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దొనికల ఐలయ్య కొన్ని రోజుల క్రితం బైక్ యాక్సిడెంట్ లో గాయపడగా బ్రాహ్మణపల్లి నేత్ర యూత్ ఆధ్వర్యంలో దొనకెల ఐలయ్య ను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో నేత్ర యూత్ సభ్యులు ఈ కార్యక్రమంలో బుడిగె సతీష్, మెరుగు మధు, పుణెం యాకయ్య, భూపతి శ్రీను, బత్తుల రామన్న, జున్నూరి వెంకన్న, దోనికేల రమేష్, మహమ్మద్ ఆలీ, దోసపాటి మహేష్, దొనికల శ్రీను ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# 317 జీవోను రద్దు చేయాలి



## స్థానికులకు ఉపాధి కల్పించాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం

ములుగు, సూర్యప్రతినిధి జులై 2 (మేజర్ న్యూస్) : జీవో నెంబర్ 317 ను రద్దుచేసి స్థానికులకు ఉపాధి కల్పించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం డిమాండ్ చేశారు. మంగళవారం ములుగులో బీజేవైఎం మండల అధ్యక్షులు జక్కుల కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిరుద్యోగుల సమస్యలపై తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రాయంచు నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్ల, నిధులు నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఈరోజు వరకు నియామకాల విషయంలో మోసపోతూనే ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసినట్టే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంతాలో నడుస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్నాయి. ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున నిరుద్యోగుల తరపున బిజెపి యువ మోర్చా గత కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేస్తూనే ఉన్నది అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడుపుతూ పబ్బం గడుపుతున్నది. నిరుద్యోగులకు ఇప్పటికైనా నిరుద్యోగ భృతి ఇవ్వాలి అని, గ్రూప్- 1లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలి అని,గ్రూప్ 2, 3 లో అదనంగా పోస్టులను పెంచాలి అని, 25 వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీ నిర్వహించాలి అని, ఇప్పటి పరీక్ష తేదీలను వాయిదా వేసి నూతన తేదీలను ప్రకటించాలి, అదేవిధంగా అన్ని నియమకాల్లో మహిళా అభ్యర్థులకు 33% రిజర్వేషన్ కేటాయించాలని, పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తూ జీవో నెంబర్ 46 ను రద్దు చేయాలని బిజెపి యువ మోర్చా డిమాండ్ చేస్తున్నది. లేని క్రమంలో ప్రభుత్వ అరాచక పాలనను ఎప్పటికప్పుడు ఎండగడుతూ నిలదీస్తామని హెచ్చరించడం జరిగింది. జీవో 317 వల్ల ములుగు జిల్లాలో ఉద్యోగులు ఎక్కువగా స్థానికేతరులు రావడం వల్ల ఇక్కడ ఉన్నటువంటి యువతకు ఉద్యోగ అవకాశాలు రాకుండా పోతున్నవి. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి 317 జీవోను రద్దు చేయాలని స్థానికులకు అవకాశాలు ఇవ్వాలని కోరుతున్నది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కార్యదర్శులు యాద సంపత్, హేమద్రి,కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి హరీష్,అసెంబ్లీ ఇంచార్జ్ బొజ్జ సిద్ధార్థ్, జిల్లా ఉపాధ్యక్షులు పులి ప్రవీణ్, జిల్లా కార్యదర్శి మహేష్ నాయకులు సిద్దు, దేవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు డివైడర్ మధ్యలో నిలిచి ఉన్న నీటిలో పడి ఒకరు మృతి...!

## చెన్నారావుపేట మండల కేంద్రంలో చోటు చేసుకున్న సంఘటన

చెన్నారావుపేట జూలై 2 (సూర్య మేజర్ న్యూస్): వర్షానికి రోడ్డు డివైడర్ మధ్యలో నిలిచి ఉన్న నీటిలో పడి ఒకరు మృతి చెందిన సంఘటన చెన్నారావుపేట మండల కేంద్రంలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఇదే గ్రామానికి చెందిన వైనాల శివ (30) తన తల్లి కోమలతో కలిసి చెన్నారావుపేట- నెక్కొండ ప్రధాన రహదారి పక్కన ఓ షెడ్డులో కూరగాయల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజువారి మాదిరిగానే సోమవారం రాత్రి వరకు తన తల్లితో కలిసి కూరగాయలను అమ్మాడు. అనంతరం మద్యం సేవించి చెన్నారావుపేట మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయం ముందు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఇటీవల నూతనంగా నిర్మించిన రోడ్డు





డివైడర్ పై సెల్ ఫోన్ ను పక్కకు పెట్టుకుని పడుకున్నాడు. దీంతో అతనికి మధ్య రాత్రి వేళలో పిడ్స్ రావడంతో డివైడర్ మధ్యలో పడిపోయాడు. ఇటీవల కురిసిన వర్షానికి డివైడర్ మధ్యలో వర్షపు నీళ్ళు నిలిచి ఉండడంతో ఊపిరి ఆడక అక్కడికక్కడే మృతి చెందాడు. మంగళవారం తెల్లవారుజామున వాకింగ్ కు వెళ్తున్న వారు డివైడర్ పై సెల్ ఫోన్ ఉండడాన్ని గమనించి దగ్గరికి వెళ్లి సెల్ ఫోన్ తీసే క్రమంలో డివైడర్ మధ్యలో నిలిచి ఉన్న నీటిలో కూరగాయల వ్యాపారి శివ మృతి చెంది ఉన్నట్లుగా గుర్తించారు. విషయాన్ని వెంటనే కుటుంబ సభ్యులకు తెలిపారు. మృతుడికి తల్లి కోమల, భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రమాదవశాత్తు డివైడర్ మధ్యలో ఉన్న నీటిలో పడి శివ మృతి చెందడంతో తల్లి, కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు పలువురిని కలిచి వేసింది. డివైడర్ల మధ్యలో సంబంధిత అధికారులు సెంట్రల్ లైటింగ్ పనులను పూర్తిచేసేది ఉంటే ఈ సంఘటన చోటు చేసుకునేది కాదని ఇప్పటికైనా ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా డివైడర్ల మధ్యలో సెంట్రల్ లైటింగ్ ను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# సాగు చేసిన భూమికే రైతు భరోసా ఇవ్వాలి: ఎంపీపీ సుదర్శన్

### ఐదు ఎకరాల సాగుభూమికి రైతు భరోసా ఇవ్వాలి, 10 ఎకరాల వరకు కట్ ఆఫ్ పెట్టాలి, భిన్న అభిప్రాయం వ్యక్తం చేసిన రైతులు

### 70 ఏళ్ల వరకు రైతు బీమా వర్తింప చేయాలి

జఫర్ గడ్, జూన్ 2 మేజర్ న్యూస్ (సూర్య): రైతు సాగు చసిన ప్రతి గుంట భూమికి రైతు భరోసా కింద నిధులు మంజూరు చేయాలని ఎంపీపీ సుదర్శన్, పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద పిఎసిఎస్ ఆధ్వర్యంలో రైతు భరోసా రైతు బీమా పై రైతుల అభిప్రాయన సేకరణ కోసం అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు రైతులకు ఎంత






భూమి ఉన్న ఐదు ఎకరాల భూమి వరకు రైతు భరోసా కింద నిధులు ఇవ్వాలని, మరి కొంతమంది రైతులు సాగు చేసిన ప్రతి గుంటకు రైతు భరోసా నిధులు ఇవ్వాలని, మరి కొంతమంది రైతులు రైతులకు ఎంత భూమి ఉన్న పది ఎకరాల వరకు కట్ ఆఫ్ పెట్టి రైతు భరోసా నిధులు ఇవ్వాలని భిన్న అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుదర్శన్, పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు మాట్లాడుతూ కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం రైతుబంధు కింద ఇచ్చిన నిధులు గుట్టలకు సాగు లని భూములకు, ఫ్యాక్టరీ నిర్మించిన భూములకు అందాయని ఆరోపణలతో రైతుల అభిప్రాయాలను తీసుకొని నిర్ణయించిందని అందులో భాగంగానే ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రైతులు అందించిన సమాచారాన్ని ప్రభుత్వానికి చేరవేస్తామని వార్తలు తెలిపారు. అదేవిధంగా రైతు భరోసా పండించిన రైతులకు ప్రతి ఎకరాకు అందించాలని అదేవిధంగా రైతు బీమా కింద వయోపరమతి 70 ఏళ్లకు పెంచి బీమా వర్తింప చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల బేబీ శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి రాజేందర్ రెడ్డి ,మండల వ్యవసాయ అధికారి చంద్రన్ కుమార్ పిఎసిఎస్ డైరెక్టర్లు కొత్త సాంబరాజు, గడ్డం రాజు, నాగరాజు సంఘ సిబ్బంది, సీఈవో అంగిడి భాస్కర్, కత్తుల గణేష్, , లింగంపల్లి రాజేష్, చీపురు రమేష్, గొలుసుల అనిల్ వివిధ గ్రామాల ఏఈవోలు పాల్గొన్నారు.

---

## పోస్టర్ తయారీలో ఉప్పరపల్లి విద్యార్థి దాక్షాయణి ప్రతిభ

### సర్టిఫికెట్, మెమెంటోతో సత్కరించిన డీఈవో వాసంతి

చెన్నారావుపేట జూలై 2 (సూర్య మేజర్ న్యూస్): ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలలో భాగంగా తెలంగాణ నేషనల్ గ్రీన్ కాప్స్ (ఎన్జీసి), వరంగల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎనిమిది, తొమ్మిదో తరగతి విద్యార్థులకు మంగళవారం వరంగల్ శంభునిపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోస్టర్ తయారీ పోటీలో చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి దాక్షాయణి తృతీయ స్థానం సంపాదించింది. ఈ సందర్భంగా విద్యార్థి దాక్షాయణి, గైడ్ టీచర్ గజవెల్లి సుందర్ లను జిల్లా విద్యాశాఖ అధికారిని వాసంతి ప్రశంసా పత్రం, మెమెంటోతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, శంభునిపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శారదాబాయి పాల్గొన్నారు. వరంగల్ జిల్లాలోని వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన 91 మంది విద్యార్థులు పోస్టర్ తయారీ, 70 మందికి పైగా విద్యార్థులు కవితల పోటీల్లో






పాల్గొన్నారు. భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకోగలగడం అనే అంశంపై వరంగల్ జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొనగా ఉప్పరపల్లి విద్యార్థి దాక్షాయణి తృతీయ స్థానం సంపాదించడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ అభినందనలు తెలిపారు. జిల్లాస్థాయి కవితలు, పోస్టర్ తయారీ పోటీలలో పాల్గొన్న దాక్షాయణితో పాటు పాల్గొన్న విద్యార్థులు కీర్తన, అక్షిత, సాత్విక, శ్రావణి, శ్రీకర్, పునీత్ లకు సర్టిఫికెట్లు అందజేశారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ఏ పోటీలోనైనా ఉప్పరపల్లి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని ప్రశంసించారు.పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే అన్ని రకాల పోటీలలో పాల్గొని మెరుగైన ప్రదర్శన ఇవ్వాలని కోరారు. విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను అభినందించారు. అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్. మాధవి, కె. మాధవి, మొగిలి, రమాదేవి, వర్దెల్లి సతీష్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

### అమీనాబాద్ లో విద్యుత్ షాక్‌తో పంది మృతి

చెన్నారావుపేట జూలై 2 (సూర్య మేజర్ న్యూస్): విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యుత్ షాక్ తో పంది మృతి చెందిన సంఘటన మండలంలోని అమీనాబాద్ గ్రామంలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది..ఇదే గ్రామానికి చెందిన పల్లకొండ ఉప్పలయ్య రోజు వారి మాదిరిగా ఉదయం పందులను మేపడానికి ఊర చెరువు శివారులోకి వెళుతున్న క్రమంలో ట్రాన్స్ఫార్మర్ కు సంబంధించిన విద్యుత్ తీగ తగిలడంతో పంది విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందిందని బాధితుడు ఉప్పలయ్య ఆవేదన వ్యక్తం చేశాడు.పంది విలువ సుమారు రూ. 8 వేల విలువ ఉంటుందని బాధితుడు తెలిపాడు. విద్యుత్ అధికారుల



నిర్లక్ష్యం వల్ల ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. నష్టపోయిన బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు. అలాగే ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ తీగ క్రిందికి వ్రేలాడుతూ ఉందని ప్రమాదం జరిగే అవకాశం ఉందని గతంలో పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించినా పట్టించికోలేదని ఆవేదన వ్యక్తం చేసారు.

## నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



గణపురం జులై 02 మేజర్ న్యూస్ సూర్య,: నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారి సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మంగళవారం బీజేవైఎం కళాశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ విమర్శించారు మంగళవారం నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్ళు నిధులు నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారనేది జగమెరిగిన సత్యం. అన్నారు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుందన్నారు ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున బీజేవైఎం గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉందన్నారు అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్,బీజేపీ మండల నాయకులు ,మొగిలిచర్ల ప్రభాకర్,చిత్తారి,కుమార్ మాదాసు మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# వరద నీటిపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### -ఎప్పటికప్పుడు సమాచారం అందించాలి
### -సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
### -గర్భిణీ స్త్రీలు, వృద్ధులను సురక్షిత ప్రాంతాలకు ముందుగా తరలించాలి
### -జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

కన్నాయిగూడెం, జులై 02(మేజర్ న్యూస్ సూర్య): అధికారులు వరద నీటిపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ, అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రోజున కన్నాయిగూడెం ఎంపీడీఓ కార్యాలయంలో వన మహోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మొక్కను నాటి నీళ్ళు పోశారు.అనంతరం మండల విద్యా వనరుల కేంద్రంలో మండల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి మండలం లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు సీజన్ లో పెద్ద ఎత్తున మొక్కలను నాటి' వన మహోత్సవం' కార్యక్రమం విజయ వంతం చెయ్యాలని అధికారులకు సూచించారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజీ లలో గోదావరి నది వరద నీటిని నిలువ చేసే అవకాశం లేకపోవడంతో ఈ వర్షాకాలంలో నేరుగా దాని ప్రభావం సమ్మక్క సారక్క ( తుపాకులగూడెం బ్యారేజ్) పై ఉంటుంది. కాబట్టి స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు గోదావరి




నది వరద నీటిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వరద నీటిపై ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు.ముంపు ప్రాంతాలలోని ప్రజలను తరలించడం కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతులు సిద్ధం చేయాలన్నారు. ఎలాంటి ప్రాణా హాని



లేకుండా అధికారులు సమయ సందర్భాన్ని బట్టి సమయస్ఫూర్తి ప్రదర్శించాలన్నారు. వర్షాకాలంలో యువకులు అత్యుత్సాహం ప్రదర్శించి వరద ప్రవాహంలో నుంచి వాగులు దాటే ప్రయత్నం చేస్తూ ఉంటారని ఇలాంటి ప్రయత్నాలు ఎవరు చేయకుండా వాగుల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని , అదేవిధంగా వర్షంలో వాగులు చెరువులు కుంటలు మత్తడి పారుతుంటే సోషల్ మీడియాలో రీల్స్ పెట్టాలని ఉద్దేశంతో చాలామంది అత్యుత్సాహం ప్రదర్శిస్తుంటారని ఆ సమయంలోనే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుంది, కాబట్టి అలా ఎవరు చేయకూడదని యువతకు సూచించారు.వరదలు సంభవిస్తే వెంటనే లోతట్టు ప్రాంతాల నుంచి ఎగువ ప్రాంతాలకు ప్రజలను తరలించాలని అన్నారు.ఇప్పటికే జిల్లా లో నాలుగు బోట్స్ సిద్ధంగా ఉన్నాయని, అదనంగా మరో రెండు బోట్స్ కు తెప్పించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.గర్భిణీ స్త్రీలను, వృద్ధులను సురక్షిత ప్రాంతాలకు ముందుగా తరలించుటకు ఇప్పటికే వైద్య అధికారు లకు ఐసిడిఎస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. అంగన్వాడి



కేంద్రాలకు ఎంతమంది పిల్లలు వస్తున్నారు, ఎంతమందికి పౌష్టిక ఆహారం అందిస్తున్నారు అనే వివరాలు నమోదు చేసుకోవాలని అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలకు త్వరలోనే ఏకరూప దుస్తులను అందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.కన్నాయిగూడెం మండలానికి కేటాయించిన బ్యాంక్ ప్రస్తుతం ఏటూర్ నాగారంలో ఉందని ఆ బ్యాంక్ కన్నాయిగూడెం మండలంలో ఏర్పాటు చేస్తే, ఇక్కడ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామ ప్రజలు తెలుపగా సానుకూలంగా స్పందించిన కలెక్టర్ బ్యాంక్ కోసం అనుకూలమైన భవనాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఏ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.అనంతరం సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్ తుపాకుల గూడెం బ్యారేజ్ ను కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా బ్యారేజ్ కు 59 గేట్లు ఉన్నావని, కెపాసిటి 6.94 టి ఎంసి, ప్రస్తుతం 32 గేట్లు ఒపెన్ చేయనైనదని 0.76 టి ఎం సి వాటర్ ఫ్లో అవుతుందని ఇర్రిగేషన్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం ముప్పన పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం భవనం నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కొత్తూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, బంగారుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పిల్లలకు ఏకరూప దుస్తులు , మధ్యాహ్న భోజనం నాణ్యత ఎలా ఉంది, పాఠ్యపుస్తకాలు వచ్చాయా వంటి పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పిల్లల విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జనగాం సమ్మక్క, వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్, మండల ప్రత్యేక అధికారి వెంకట నారాయణ, తహసిల్దార్ సలీం, ఎంపీడీఓ అనిత, ఇంజనీరింగ్ అధికారులు, ఎం పి ఓ, ఎం ఈ ఓ, సిడి పి ఓ, ఏ ఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పూర్తి చేయాలి
### సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

స్టేషన్ ఘనపూర్, జులై2, మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల ,రాజావరం గ్రామాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను మండల పరిధిలోని కెజిబివి పాఠశాలను జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ మంగళవారం తనిఖీ చేశారు.ఈ ఉపాధ్యాయుల భోధన పద్ధతి ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా విద్యార్థులకు వడ్డించే అన్నం,కూరలను





పరిశీలించారు.కెజిబివి లో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.అనంతరం మల్కాపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.ఆసుపత్రిలో డెలివరీ కేసులను పెంచాలని,సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. వైద్యులు సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ వో హరీష్ రాజ్,డిప్యూటీ డిఎంహెచ్ వో సుధీర్,మండల నోడల్ అధికారి జనార్దన్,మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సమ్మయ్య, వైద్య,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.